www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 133 | మంగళవారం | 11, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



ప్రధాని నరేంద్రమోదీని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసిన దృశ్యం



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అసెంబ్లీ ఆవరణలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించారు . బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూధనా చారి, మాజీ మంత్రులు హరీష్ రావు ప్రశాంత్ రెడ్డి , తలసాని శ్రీనివాస యాదవ్, మల్లారెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి అద్దంకి దయాకర్ దంపతులు.



సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నెల్లికంటి సత్యం నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు

## ఎమ్మెల్సీగా నెల్లికంటీ సత్యం నామినేషన్

నల్లగొండ, మార్చి 10 (వార్త వేదిక సూర్య): ఎమ్మెల్యేల కోటాలలో ఎమ్మెల్సీగా సిపిఐ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సోమవారం నామినేషన్‌దాఖలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయించిన ఎమ్మెల్సీ స్థానం నుంచి సిపిఐ పార్టీ నెల్లికంటి సత్యంను ఎంపిక చేయడం జరిగింది. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంక రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది.

### బండి చొరవతో ఏపీ-తెలంగాణ

## బందీలకు విముక్తి

- విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర
- సైబర్ నేరగాళ్ల వలలో థాయ్ లాండ్‌లో బందీగా మారిన యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 540 మంది బందీలకు విముక్తి
- ప్రత్యేక విమానంలో భారత్‌కు రాక
- ఏపీ, తెలంగాణకు చెందిన పలువురికి సైతం విముక్తి



హైదరాబాద్,మార్చి 10(వార్త వేదిక సూర్య): ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మందిని గుర్తించారు. వీరందరినీ 270 మంది చొప్పున

మిగతా 2లో..



# సభకు వేళాయే!

- అధికారులతో మంత్రి దుద్దిళ్ల, స్పీకర్ గడ్డం ప్రసాద్‌బాబు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్,మార్చి 10(వార్త వేదిక సూర్య): మార్చి 12 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వ హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధి కారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో ముందస్తు సమావేశం నిర్వహిం చిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఏర్పాట్లపై చర్చించారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్) – రామకృష్ణారావు, GAD సెక్రటరీ రఘునందన్ రావు, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ– రవి గుప్తా, రాష్ట్ర DGP డాక్టర్ జితేందర్, ADG, లా & ఆర్డర్ మహేష్ భగవత్, DG ఫైర్ నాగిరెడ్డి, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనర్లు –సివి అనంద్, సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ IG– కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్– కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి హాజరయ్యారు.

సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... బుధవారం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని పెంపొందించే విదంగా ఏర్పాట్లు ఉండాలి. ఈసారి జరిగేవి బడ్జెట్ సమావేశాలు కావున ఎక్కువ రోజులు జరుగుతాయి. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్య మైనంత త్వరగా అందించాలి. సభలో సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలకు సంబంధించిన సరైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సభకు, సభ్యులకు అందించాలి. సభకు సమర్పించే సమాధాన పత్రాలను ముందుగానే పంపి నట్లయితే వాటిని సభ్యులు చదువుకొని సభలో మాట్లాడడానికి, చర్చించడానికి అవకాశం ఉంటుంది. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ బాషలలో ముద్రించి ముందస్తుగా

మిగతా 2లో..



## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను పరిశీలించాలి

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,మార్చి 10(వార్త వేదిక సూర్య): జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ

మిగతా 2లో..

### రైతు భరోసాపై

## కాంగ్రెస్ పిల్లిమొగ్గలు

- ఇది ప్రజాపాలన కాదు .. రైతులను వేధించే పాలన
- వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): మూడెకరాలు ఉన్న రైతులకూ ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 44,82,265 మంది రైతుల ఖాతాలకు, 58.13 లక్షల ఎకరాల గాను రూ.3487.82 కోట్లు మాత్రమే విడుదల చేశారు. మూడెకరాల లోపు రైతులకు ఎంతోమందికి రైతుభరోసా నిధులు విడుదల కాలేదు. మార్చి 31 వరకు అందరు రైతులకు రైతుభరోసా అందిస్తామని జనవరి 26న ప్రకటించారు.

మిగతా 2లో..

### దేశవ్యాప్తంగా శ్రీచైతన్యపై

## ఐటి దాడులు

- హైదరాబాద్, వియవాడ, ముంబై, పుణె, బెంగళూరులో ఏకకాలంలో ఐటి దాడులు
- 20 బృందాలతో శ్రీ చైత న్య విద్యాసంస్థలపై సోదాలు
- ఫీజులు క్యాష్ రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపణలు
- వాటికి పన్నులు ఎగ్గొడుతున్నందుకే ఐటీ దాడులు




హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): అధిక ఆదాయం, విద్యార్థుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేసే అగ్రశ్రేణి విద్యా సంస్థల్లో ఒకటైన శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఆదాయపన్ను శాఖ అధికారులు దేశవ్యాప్తంగా ఏకకాలంలో

మిగతా 2లో..

- ఓదార్చాల్సింది పోయి కేసులు పెడతారా?
- రేవంత్‌కు మానవత్వం లేదా?
- వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే
- గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయం
- ఎక్స్ వేదికగా రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



### బిడ్డను కోల్పోయిన

## తల్లితండ్రులపై కేసులా.. సిగ్గుందా రేవంత్?



హైదరాబాద్,మార్చి 10(వార్త వేదిక సూర్య): గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయింది. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరం. కళ్లముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గం. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారు.

ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హోంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత. కేవలం 14 నెలల

మిగతా 2లో..



## కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న స్కాంగ్రెస్!

- అప్పులు తీసుకొచ్చి బడా కాంట్రాక్టర్లకు పంచుతున్న రేవంత్ సర్కార్
- సీఎంకు పేదల పట్ల ఆలోచన లేదు
- లక్ష 50 వేల కోట్లు అప్పు తెచ్చి కూడా ఆడపిల్లలకు ఒక్క స్కూటీ కూడా ఇవ్వలేదు
- లక్ష 50 వేల కోట్ల అప్పు తెచ్చి కూడా ఒక్క మహిళకూ 2500 ఇవ్వడం లేదు
- అప్పులు, ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- కేసీఆర్ పదేళ్లలో 50 లక్షల కోట్ల సంపద సృష్టించారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,మార్చి 10(వార్తవేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. 15 నెలల పాలనలో రేవంత్ రెడ్డి సర్కారు రూ. లక్షా 52 వేలకుపైగా అప్పులు చేసిందని ఎండగట్టారు. కానీ పేద ప్రజలకు ఒక్క మంచి పనీ చేయలేదని, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, మరి ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. అప్పులు, ఖర్చులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లా డుతూ.... తెలంగాణ గొప్పగా, ఉన్నతంగా ఉందంటూ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పదేళ్లలో కేసీఆర్ చాటిచెప్పి పెట్టుబడులను ఆహ్వానిస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగలేదని అబద్దాలు చెబుతున్నారని, ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమని మండిపడ్డారు. దాంతో దేశంలో ఉన్న అన్ని పత్రికలు కూడా తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో ఉందని రాశాయని, ఇది బాధాకరమన్నారు.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## యూపీహెచ్సి కేంద్రాన్ని తనిఖీ చేసిన కార్పొరేటర్ కొంత దీపిక నరేష్

సికింద్రాబాద్,మార్చి 10(వార్త వేదిక సూర్య): అడ్డగుట్ట యూపీహెచ్సి కేంద్రాన్ని సోమవారం మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ.. యూపీహెచ్సిలో కొనసాగుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు. అదేవిధంగా మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి పేర్కొన్నారు. అలాగే మందులా కొరత లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. యూపీహెచ్సి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు ఎటువంటి సమస్యలన్న తన వద్దకు తీసుకొనిరావాలని అన్నారు.

## రైతులతో ముచ్చటించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మార్చి 10(వార్త వేదిక సూర్య): పీఏపల్లి మండలం మల్లాపురం గ్రామంలో సరదాగా రైతులతో ముచ్చటించి, రైతుల సమస్యల అడిగి తెలుసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ



శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలుసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు మేలు జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైపల్యం చెందిందని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## మాడుగులపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10(వార్తా వేదిక సూర్య): చదువుల తల్లి,సామాజిక విప్లవ మాతృమూర్తి,మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలు "సావిత్రి భాయి పూలే వర్ధంతి" సంధర్భంగా సోమవారం మాడ్గులపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏబీఎన్ చంద్రశేఖర్



తన సిబ్బందితో కలిసి సావిత్రి బాబు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి అక్షర జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏపిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని మహిళల విద్య కోసం నిరంతరం పాటుపడిందని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీసీ లుపి.నాగయ్య,టి .సైదులు, అకౌంటెంట్ నాగమణి, టి ఏ యాదగిరి వివో ఏ లు సోమయ్య , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ మృతి



నల్లగొండ జిల్లా బ్యూరో,(వార్త వేదిక సూర్య): రోడ్డు ప్రమాదంలో మాజీ కౌన్సిలర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.కస్తాల శ్రావణ్ కుమార్ మృతి చెందాడు .సోమవారం హుజుర్‌నగర్ కోర్టు సమీపంలో జరిగిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన లో హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కస్తాల శ్రవణ్ కుమార్ కు తీవ్రగాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందారు.

## దాసరి శివ అకాల మరణం

**సంతాపం తెలిపిన పిఎసిఎస్ కొండమల్లేపల్లి చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి**

దేవరకొండ మార్చ్ 10, (వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన దాసరి కొండలు కుమారుడు దాసరి శివ అకాల మరణం చెందిన ఘటన గ్రామస్థులను శోకసంద్రంలో ముంచింది. ఈ విషాదకర సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, పిసిసి సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్



రెడ్డి ఆయన నివాసానికి పోయి దాసరి శివ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికీ మనోధైర్యాన్ని అందించిన డా. వేణుధర్ రెడ్డి, వారి కుటుంబానికి అండదండగా సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంది రుద్రమ శ్రీను, పంగ శంకర్, శవ్వ మదర్, ఎదుల ఎల్లయ్య, యేకుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై కాంగ్రెస్ పిల్లిమొగ్గలు

(మొదటి పేజీ తరువాయి)

రైతు భరోసా కోసం భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చారు. కేవలం రూ.3487.82 కోట్లు మాత్రమే రైతు. ఖాతాల్లో జమచేసి సాగదీస్తున్నారు. మూడెకరాల వరకు మాత్రమే రైతుభరోసా కుదించే ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదెకరాల వరకు రైతుభరోసా ఇస్తామని లీకులు ఇస్తుంది. రాష్ట్రంలో 1.48 కోట్ల ఎకరాల భూమికి రైతుభరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు 58.13 లక్షల ఎకరాల వరకు మాత్రమే ఇప్పటి వరకు రైతుభరోసా అందించింది.

ప్రభుత్వ ప్రకటనలకు, పథకం అమలుకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. పదేళ్లు ప్రగతిబాట పట్టిన తెలంగాణ వ్యవసాయం ఏడాది కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తున్నది. అన్నం పెట్టే అన్నదాతలు కాంగ్రెస్ పాలనలో మళ్లీ అధోగతి పాలవుతున్నారు. ఇది ప్రజాపాలన కాదు .. రైతులను వేధించే పాలన. ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని రూ.12 వేలకు కుదించారు. రైతు భరోసా అమలు చేయడం చేతకాక రాష్ట్రంలో 1.20 లక్షల సర్వే నంబర్లు బ్లాక్ లిస్టులో పెట్టారు. ఆ సాయం కూడా రైతులకు అందించకుండా వేధించడం దారుణం.

## దేశవ్యాప్తంగా శ్రీచైతన్యపై ఐటి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

దాడులు చేయడం షాక్ ఇచ్చింది. విద్యార్థుల వద్ద ఫీజులను ఆన్‌లైన్‌లో కూడా కాకుండా.. క్యాష్ వసూలు చేస్తూ, వాటికి ఐటీ చెల్లించకుండాఎగ్గొడుతున్నారన్నది శ్రీచైతన్యపై ఐటీ అధికారులకు వచ్చిన ఫిర్యాదు. దానితో రంగంలోకి దిగిన 20 మంది ఐటి అధికారుల బృందం శ్రీచైతన్య కాలేజీ కార్యాలయాలను జల్లెడ పట్టింది. ఈ సోదాలు మంగళవారం కూడా కొనసాగే అవకాశాలున్నట్లు ఐటీ వర్గాలు చెబుతున్నాయి. శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు దేశవ్యాప్తంగా నిర్వహించడం సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు నిర్వహించారు.

విద్యార్థుల నుంచి నిర్దేశించిన ఫీజులను ఆన్‌లైన్‌లో వసూలు చేయడానికి ఒక సాఫ్ట్‌వేర్‌ను, పన్ను ఎగవేతకు మరో సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి నగదు రూపంలోనే ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

నగదు రూపంలో వసూలు చేసిన ఫీజులను ఐటీ రిటర్న్‌లో చూపకుండా పన్ను ఎగవేస్తున్నారని అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి ఫీజులు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజుల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ లావాదేవీలు ఎక్కువగా నగదు రూపంలోనే జరుగుతున్నాయని, దీని ద్వారా పన్ను ఎగవేసే అవకాశం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలా పాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, ఐటీ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రధాన కార్యాలయంలో కార్పొరేట్ వ్యవహారాలు, విద్యార్థులకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయి. సుమారు 20 మంది ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

## కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న స్కాంగ్రెస్!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల రేవంత్ రెడ్డికి గౌరవం లేదని విరుచుకుపడ్డారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కనీసం రూ 500 కోట్లు కూడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టడానికి (మూలధన వ్యయం) ఖర్చు చేయలేకపోతున్నామని, రాష్ట్రానికి రూ 5500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం రావడం లేదని అని అబద్ధాలు చెప్పారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రానికి నెలకు రూ 18 వేల కోట్లు వస్తున్నాయని, రూ 6 వేల కోట్లు ఖర్చవుతున్నాయని, దాదాపు రూ 12 వేల కోట్లు రాష్ట్రానికి మిగులుతున్నాయని వెల్లడించారు. సగటున దాదాపు రూ 3 వేల కోట్లు మూలధన వ్యయంగా ఖర్చు చేస్తున్నారని, కానీ ముఖ్యమంత్రి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాలు ముఖ్యమంత్రికి తెలియదా లేక అవగాహన లేదా..? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుండా తప్పించు కోవడానికి ముఖ్యమంత్రి దొంగ లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. తప్పుడు లెక్కలతో సొంత రాష్ట్రాన్ని అవమానిస్తున్న ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి సామాజిక స్పృహ, దృక్పథం లేదని, హామీలు అమలు చేయాలన్న నియ్యత్ లేదని, భవిష్యత్తు పట్ల దూరదృష్టి లేదు పేదల కడుపునింపాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. 15 నెలల్లో పేదలకు ఒక్క మంచి పనీ చేయలేదని, కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిరంతరం కొనసాగుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత పెద్దవాళ్లపై ఉందని, పేద వాళ్లపై లేదని విమర్శించారు. 2023 నవంబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షా 50 వేల కోట్లు అప్పు చేసిందని, అంటే సగటున నెలకు రూ 10 వేల కోట్లు అప్పు తెస్తున్నారని, మరి ఈ డబ్బులన్నీ ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం లేదు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకం సంపూర్ణంగా అమలు కాలేదు, వరికి బోనస్ బోగస్ అయింది.. ఈ డబ్బులు ఎక్కడికి పోతున్నాయని నిలదీశారు.

కాగా, "కేసీఆర్ లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చారని బద్నాం చేశారు. కేసీఆర్ చేసిన అప్పుకు ప్రతీ పైసాకు లెక్క చెప్తాం. మరి లక్షా 50 వేల కోట్ల అప్పుకు లెక్క చెప్తారా ? పదేళ్లలో కేసీఆర్ కేవలం 4 లక్షల 30 వేల కోట్లు అప్పు తెచ్చారు. కానీ అంతకు రెట్టింపు అభివృద్ధి చేశారు.. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ 90 వేల కోట్లు ఖర్చు చేశారు, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.లక్షా 35 వేల కోట్లు , మిషన్ భగీరథకు - 37 వేల కోట్లు, రుణమాఫీకి - రూ 30 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు - 36 వేల కోట్లు, రైతు బంధుకు - 73 వేల కోట్లు , రైతు బీమాకు - 6800 కోట్లు, విద్యుత్తు రంగంపై - రూ లక్షా 38 వేల కోట్లు, ఆరోగ్య రంగంపై - 61 వేల కోట్లు, సంక్షేమ రంగంపై రూ. 2 లక్షల 83 వేల కోట్లు ఖర్చు చేశారు. అప్పు 4 లక్షల కోట్లు అయితే.. సృష్టించిన సంపద 50 లక్షల కోట్లు" అని వ్యాఖ్యానించారు.

## సభకు వేళాయే!

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు అందించితే వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. శాఖకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యు లకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి.

శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి. సభ లోపలితో పాటుగా, పరిసరాలలో కూడా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే చర్చలు బాగా జరుగుతాయి. సభ జరుగుతున్న సమయంలో ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి. ఇంటెలిజెన్స్ వ్యవస్థ సమర్ధ వంతంగా, చురుకుగా పనిచేయాలి.

కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్ర శాసన సమావేశాలు విజయవంతంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. సమావేశాలు జరిగే సమావేశం అన్ని శాఖల అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు. నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని కోరారు.

అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో చాలా సంఘాలు చలో అసెంబ్లీకార్యక్రమాలకు పిలుపునిచ్చే అవకాశాలు ఉన్నందున పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమావేశాలు జరిగే రోజుల్లో అసెంబ్లీ , శాసన మండలి చుట్టూ మూడు అంచెల భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు. అలాగే వీఐపీల నివాసాలు , అసెంబ్లీకి వచ్చే రూట్ లో కూడా భద్రతను ఏర్పాటు చేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు జవాబులను త్వరగా అందజేసేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రతి శాఖ తరుపున ఒక నోడల్ అధికారిని నియమిస్తాం. తద్వారా అనుసంధానానికి సులభమవుతుంది.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇండ్లపై మంత్రిగారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్ధిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.

వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసు కోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హు లని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శ కంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.



## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నల్లగొండ టౌన్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్,యూనివర్సల్ లేర్నర్స్ రిసోర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం మహిళా ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మునయ్య,మండల విద్యాధికారి బిట్టు శ్రీను,ఎంపీ ఓ రవికుమార్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, శారద, మాలతి దాతలు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,రాధిక దంపతులు,రాఘవేంద్ర యు ఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఉదావత్ లచ్చిరాం వివిధ సంఘాల నాయకులు, పాల్వాయి వెంకటరెడ్డి, మాస బాలరాజు, నాగవరం శ్రీనివాస్ రావు, కృష్ణయ్య, శ్రీరమణ, శ్రీశైలం, విట్టల్ ,రమేష్, గ్యార వెంకటయ్య,బాలాజీ రాథోడ్, సభావత్ వెంకట్ కుమార్ నాయక్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి

నల్లగొండ టౌన్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య): సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఎస్ఎఫ్ఐ & డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో తను మొదట చదువు నేర్చుకొని




తరువాత మహిళాలకు చదువు నేర్పడం జరిగింది. ఈ క్రమంలో అనేక అవమానలను ఎదుర్కొన తను మాత్రం మహిళాలకు చదువు నేర్పడం జరిగింది. తను వెళ్తున్న క్రమంలో టమాటాలు, పెడ్డ చల్లిన మళ్ళీ మార్చుకొని చదువు చెప్పడం జరిగింది. ఆ రోజులో చిన్న వయసులో వివాహాలు జరగడం తో వితంతులకు మళ్ళీ వివాహాలు జరిపారు. మనువాదనికి వ్యతిరేఖంగా పోరాటం చేసిన మహనీయులు పూలే దంపతులు.ఎం జి యు ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి కర్రేం రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కళాశాల ప్రొపెసర్స్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు బూర్గు గోపి క్రిష్ణ,అమూల్య, సౌమ్య, ప్రశాంతి, భవాని,అర్జున్,సంపత్, రాజు, నరేష్,లింగ స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బండి చొరవతో ఏపీ-తెలంగాణ బందీలకు విముక్తి

మొదటి పేజీ తరువాయి..

రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలుత వీరిని థాయ్‌లాండ్‌లోని మై సోట్ పట్టణానికి తరలించిన అక్కడి అధికారులు అక్కడి విమానా శ్రయం నుంచి ఢిల్లీకి తరలిస్తున్నారు. సోమవారం 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్‌లోని మై సోట్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుంది. ప్రస్తుతం వీరంతా మయన్మార్‌లోని మేవాడీ జిల్లాలో ఆర్మీ పరిరక్షణలో ఉన్నారు. వీరందరినీ మంగళవారం ఉదయం మయన్మార్ ఆర్మీ ట్రక్కుల్లో తొలుత థాయ్‌లాండ్‌లోని మైసోట్‌కు, అక్కడ ప్రత్యేక ఆర్మీ విమానంలో ఇండియాకు తీసుకురానున్నారు.వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వారికి ఉద్యోగాలు ఖరారయ్యాయని నమ్మబలికిన ఏజెంట్లు థాయ్‌లాండ్‌తోపాటు పొరుగున్న కంబోడియా, లావోస్, మయన్మార్‌లలో పలు సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో వీరిని విక్రయించారు. అక్కడికి వెళ్లాక వారితో బలవంతంగా ఆన్‌లైన్ నేరాలు చేయిస్తున్నారు.

ఒకవేళ సైబర్ నేరాలు చేయకపోతే యువతీ, యువకులకు కరెంటు షాకులిచ్చి హింసిస్తారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భారత విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లలో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది. అనంతరం బండి సంజయ్ చొరవతో కేంద్రం వారందరినీ స్వదేశానికి రప్పిస్తుండటం గమనార్హం.

## బిడ్డను కోల్పోయిన తల్లితండ్రులపై కేసులా.. సిగ్గుందా రేవంత్?

(మొదటి పేజీ తరువాయి)

వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయం. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసులు నమోదుచేయాలి.

బాలిక మరణంపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున ఈ దారుణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టడం కూడా చేతకాని ప్రభుత్వం చివరికి వారి ప్రాణాలను కూడా బలితీసుకోవడం సంక్షోభంలో కూరుకుపోయిన విద్యావ్యవస్థకు అద్దం పడుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థాంతరంగా రాలిపోతున్న ఈ విద్యాకుసుమాల పాపం ముఖ్యమంత్రికి తగలక మానదు. దయ లేని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయండి

**- జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్.**

మొయినాబాద్, మార్చ్10 (వార్తా వేదిక సూర్య):
టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. మార్చ్ 11 మంగళవారం నాడు శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న జిల్లా రెండవ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాజీద్, సత్యనారాయణ, నగునూరి శేఖర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ కార్యదర్శి రాం నారాయణ లతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు హాజరు కావాలని వారు కోరారు.

## చేవెళ్లలో జరుగు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**-టిపిసిసి సభ్యులకు షాబాద్ దర్శన్**

మొయినాబాద్ మార్చ్ 10,( వార్తా వేదిక సూర్య):
నేడు చేవెళ్ల పట్టణలో కేజీఆర్ గార్డెన్‌లో నిర్వహించే నిరుద్యోగులు అర్హత గల అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి నుంచి డిగ్రీ పాస్, ఫెయిల్ అభ్యర్థుల సైతం పాల్గొని ప్రముఖ యంఎన్ సి ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి,సర్దానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోద జంగయ్య,డైరెక్టర్లు కావలి రమేష్ ముదిరాజ్,సత్యనారాయణ బాబన్న, శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మత్స్యకారుల చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్,జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ రేనట్ల రాజుగౌడ్, మొయినాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిర్ధుల విఘ్నేష్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చిరాగ్ రాజేష్ గౌడ్, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మాదాపురం విజయరాజ్,తలారి నరేష్, నాయకులు సామ జగన్ రెడ్డి,చెంగలి వెంకట్ రెడ్డి, బ్యాగరి నర్సింహా, చాకలి రాజేంద్ర, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వారిక్ష పరీక్షలో 9 మంది గైర్హాజరు

మోత్కూరుబీ మార్చి 10( వార్త వేదిక సూర్య): మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ పరీక్షలో సోమవారం నాడు జరిగిన ఇంగ్లీష్ సబ్జెక్టులో 379 మంది విద్యార్థులకు 370 హాజరైట్లు, 9 మంది గైర్హాజరు అయ్యినట్లు చీఫ్ సూపరింరెంట్ జి.పరుష రాములు ఒక ప్రకటనలో తెలిపారు.

## పూర్వ విద్యార్థికి ఆర్థిక సాయం

భూదాన్ పోచంపల్లి,మార్చి10 (వార్త వేదిక సూర్య):
మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన కొండ ప్రభాకర్ ఇటీవల మృతి చెందాడు . 1998-99 ఎస్ఎస్సి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి కుటుం




బాన్ని సందర్శించి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీధర్, ఒంటెద్దు సత్యనారాయణ, బిట్ల సిద్ధి రాములు, గుర్రం లక్ష్మణ్, కాసుల శివశంకర్, పాండాల మధు, బ్రహ్మం,చుక్క కుమారస్వామి పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183





## సేవే లక్ష్యం... ప్రేమే మార్గం

# పేదల సేవకుడు నవీన్

**బాల్య దశలో ఉన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన నవీన్**

**బాబాయ్ గోవర్ధన్, అమ్మమ్మ- నాన్నమ్మ స్పూర్తితో ఆరేళ్ళ క్రితం మాతృదేవో భవ పితృ దేవోభవ సంస్థను ఏర్పాటు**

**మరణించిన ప్రతి పేదకుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ**

**కరోన సమయంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన నవీన్..**

**నవీన్ చేస్తున్న సేవా కార్యక్రమాలపై "వార్త వేదిక సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం"**

మోత్కూరు, మార్చి 09(వార్త వేదిక సూర్య):
తల్లి ప్రేమ చేతుల్లో కనిపిస్తుంది. తండ్రి ప్రేమ కళ్ళల్లో మెరుస్తుంది. అమ్మ వెంట ఉండే స్పర్శ... నాన్న ప్రేమ వెన్నంటే ఉండే ధైర్యం.. కనిపించే అమ్మ నాన్నలు ప్రత్యక్ష దైవాలు భారతదేశంలో కోల్పోయే ఆ బాధ ఏలా ఉంటుందో అర్థం కాని పరిస్థితి. అమ్మ పాలు తాగే శక్తిని పొందుతాం అమ్మ రక్తాన్ని పాలు ద్వారా శక్తినిస్తుంది. నాన్న వేలు పట్టి సమాజాన్ని



చూపిస్తాడు. ఆ అదృష్టానికి నోచుకోలేని ఓ యువకుడు. అనాథాలు ఆసరా లేని వృద్ధాప్యంలో అమ్మ నాన్నల చూసుకుంటున్న వారితో మాతృదేవోభవ పితృదేవోభవ ద్వారా సేవలు అందిస్తూ ఆదర్శ నిలుస్తున్నాడు. ఆ యువకుడు కురిమేటి నవీన్‌పై "వార్త వేదిక సూర్య "దినపత్రిక " ప్రత్యేక కథనం. ....మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబం చెందిన నవీన్ 6 సంవత్సరాల క్రితం వయసులో ఉండగానే తండ్రి కురుమేటి నర్సయ్య అనారోగ్యంతో మరణించారు. దిక్కుతోచని ఆ తల్లి కూలీ నాలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను ( కుమారులను) పెంచింది. తల్లి కూలీ నాలి పని చేసుకుంటూ పిల్లలను మాత్రం ప్రభుత్వ పాఠశాలకు పంపించి చదువును మాత్రం ఆపలేదు. చిన్నతనం నుండి తల్లి పడుతున్న కష్టాలను చూస్తూ పెరుగుతున్న నవీన్ భవిష్యత్ లో ఉన్నత చదువులు చదివి అమ్మను సుఖపెట్టాలని అనుకున్నాడు. కానీ విది వక్రీ కరించింది .నవీన్ 8వ తరగతి



ఉండగానే తల్లి కూడా అనారోగ్యంతో మరణించింది. తల్లి దండ్రులను బాల్య దశలో కోల్పోయిన నవీన్ తల్లడిల్లిపోయారు. అమ్మమ్మ,నానమ్మ బాబాయ్ గోవర్ధన్ సహకారంతో 10వ తరగతి పూర్తి చేశాడు. అనంతరం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు ఉన్నత చదువులకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించి , జీవితంలో స్థిరపడాలని ఉద్దేశంతో జిన్ పర్ నర్సింగ్ మెడి (జి.ఎన్ ఎం) కోర్స్ పూర్తిచేసి ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. అమ్మ నాన్న లేని ఏలాంటిదో తాను స్వయంగా అనుభవించిన నవీన్ తన చుట్టూ ఉండే నిధారణకు గురవుతున్న అనాథలను వృధ్యాప్య లను చేరదీసి తనవంతు సహాయం చేయాలని మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థను 21. - 05.- 02019 సం.. లో ఏర్పాటు చేశారు.. అనాథలకు , వృద్ధులకు వింతంతుల మహిళ లకు చేయూత మోత్కూరు, గుండాల , అడ్డగూ దూరు మండలాలలోని అనేక గ్రామాలలో అయినా వారి ఆదరణ నోచుకోలేని వృద్ధులకు వితంతు మహిళలకు 50కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు . కరోనా లాక్ డౌన్ సమయంలో... కరోనా సమయంలో పేదరికంలో మగ్గుతున్న ప్రజలకు కూరగాయలు , బియ్యం ఇత్యవసరాలు సరుకులు పంపిణీ చేశారు.

రక్తదాన శిబిరాలుఏర్పాటు చేసి.... వయోవృద్ధులకు ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దశగా దిశగా మోత్కూర్ గ్గుండాల మండల కేంద్రాలలో హైదరాబాద్ మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి వైద్యులచే వైద్య శిబిరాలు నిర్వహించి సుమారు 500 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కరోనా మహమ్మర్తి విజృంభిస్తున్న సమయంలో కరోనా బాధితుల సహకారం అందించేందుకు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి వరకు రక్తం 60 యూనిట్లు ధాకా సేకరించారు. తల్లిదండ్రులు లేక ఆర్థిక సమస్యలతో కొనసాగించలేని పిల్లలకు ప్రతి సంవత్సరం నోటు పుస్తకాలు, పెన్నులు దుస్తులు పంపిణీ చేశారు. గత మూడేళ్లు మోత్కూరు మండలం పాటిమట్ల, కొండగడప దాచారం గ్రామాలలో అడ్డగూడూరు మండలం కంచన పెల్లి గ్రామంలో గుండాల మండల కేంద్రంలో మీ వివిధ పాఠశాలలకు చదివే విద్యార్థులకు అందించాడు కురిమెటి నవీన్ ఆసరా వృద్ధులకు, వింతంతులకు సేవ చేయడంలో మా అమ్మ నాన్నల చూసుకుంటూ సంతృప్తి చెందుతున్నానని నవీన్ వార్త వేదిక సూర్య దినపత్రికతో పాలుపంచుకున్నారు. అమ్మ నాన్న లోటుని అనాథలను వృద్ధులను వితంతు మహిళలకు, అత్యవసర సమయంలో రక్తదానం చేయడంలో నవీన్ సఫికృతులయ్యారు. నవీన్ చేస్తున్న కార్యక్రమాలను వారి గ్రామస్తులైన సూరారం యాదయ్య, చిరుమర్తి యాదయ్య కురుమేటి యాదయ్య తమ్ముడు కురుమేట నరేందర్ తోడ్పాటు అందించినట్లు నవీన్ తెలిపారు.. పేద ప్రజలకు సేవలందిస్తున్న కురిమేటి నవీన్ కు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి:సిపిఎం

నల్లగొండ టౌన్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య):
నల్గొండ పట్టణంలోని 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,జిల్లా కమిటి సభ్యులు యం డి సలీం,



డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవన్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇండ్ల పట్టాలు ఇచ్చేంతవరకు కదిలేది లేదని సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారులి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించింది 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసినది. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించింది. కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని ఆరోపించారు. డబుల్




బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించలేదని లబ్ధిదారుల తరపున మేము అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని కోరామని గుర్తుచేశారు.

2017లో నిర్మాణం అయినందున శిథిలావస్థకు చేరుతున్నవి అర్హత కలిగి ఇండ్లు లేక పేదలు అవస్థలు పడుతున్నారు. రోజువారి పనులు చేసుకునే నిరుపేదలు అయిన వీరు ఇంటి అద్దెలు కట్టలేక కుటుంబాలు గడుపుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు.

**తాసిల్దార్ హామీ ధర్నా తాత్కాలిక విరమణ**

ఉదయం నుండి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వద్దకు తాసిల్దార్ శ్రీనివాస్ వచ్చి ఆర్డిఓ జిల్లా కలెక్టర్లతో మాట్లాడి 15వ తేదీ వరకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. తాసిల్దార్ హామీతో తాత్కాలికంగా ధర్నా విలపించారు. తాసిల్దార్ ఇచ్చిన హామీ ప్రకారం 15వ తేదీ వరకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వని ఎడల తర్వాత జరిగే పోరాటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సాధన పోరాటం కన్వీనర్ అవుట రవీందర్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కుంభం కృష్ణారెడ్డి దండెంపల్లి సరోజ కోట్ల అశోక్ రెడ్డి గాదె నరసింహ ఊటుకూరు మధుసూదన్ రెడ్డి పాక లింగయ్య భూతం అరుణ గుండాల నరేష్ సలివొజు సైదాచారి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ప్రశాంతి విశాలాక్షి విజయలక్ష్మి గంజి రాజేష్ ఇలియాస్ సుల్తాన్ శ్రీను గణేష్ జహంగీర్ కళాకారుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో, పార్లమెంటులో ఏర్పాటు చేయాలి

**ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి.**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ.**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):
సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా మహిళా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బిసిసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన తొమ్మిదవ వేట జ్యోతిరావు పూలే వివాహం చేసుకొని తన భర్త అడుగుజాడల్లో నడిచినటువంటి గొప్ప వీరనారి. ఆ రోజుల్లో స్త్రీలకు విద్య నిషేధించిన రోజుల్లో తన భర్త అయినటువంటి జ్యోతిరావు పూలే తన భార్యకు అయినటువంటి సావిత్రిబాయి



పూలే కు విద్యాబుద్ధులు నేర్పించి 50 పాఠశాల నెలకొల్పి,వారు మహిళలోకాన్ని వెలుగు నింపడం కోసం ప్రయత్నం చేసిన గొప్ప దంపతులు వారు అన్నారు. ఈ సమాజంలో అస్పృశ్యతని ఉన్నటువంటి మూఢనమ్మకాలని అటువంటి నాయకురాలు వారి విగ్రహాన్ని పార్లమెంట్లో అసెంబ్లీలో పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు మున్నాస ప్రసన్న , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ,విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరేళ్ల విజయకుమార్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, విద్యావంతుల యాదవ యాదవ కుల విద్యావంతుల వెంకన్న యాదవ్ కంచన పెల్లి క్రాంతి పలనాటి మోహన్ వల్ల కాటి శ్రీనివాస్ పగిళ్ల కృష్ణ మోత్కూరు వెంకటాచారి అంబడి బాత్క సతీష్ తాళ్లభద్రయ్య రుద్ర లక్ష్మీనారాయణ చిలుకూరి శ్రీనివాస్ దేవులపల్లి నరసిహ అల్లిసతీష్ యాదవ్ దొడ్డి కొర్ల లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో యువజన కమీషన్‌ను ఏర్పాటు చేసి,

# 1000కోట్ల గ్రాంట్‌ను మంజూరు చేయాలి : ఏఐవైఎఫ్

**అడ్డగూడూర్,మార్చి 10 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం యువజన కమీషన్ ను ఏర్పాటు చేసి, 1000కోట్ల గ్రాంట్ ను మంజూరు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్,పేరబోయిన మహేందర్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య అడ్డగూడూర్ మండల విస్తృత స్థాయి సమావేశం బెల్లి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది.

సమావేశాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. పేరుకు మాత్రమే జాబ్ క్యాలెండరు ప్రకటించిందని వారు విమర్శించారు. యూత్ డిక్లరేషన్లో జాబ్ క్యాలెండర్తోపాటు నిరుద్యోగ భృతి రూ. నాలుగు వేలు ఇస్తామని ప్రకటించిందని, విద్య, ఉపాధి కల్పనకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు.యూత్ కమిషను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ కమీషన్ కు 1000కోట్ల గ్రాంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాయితీలతో నెలకొల్పిన పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాన్ని అమలు చేయాలన్నారు. కోర్టు వివాదాలు, న్యాయ వివాదాలు లేకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నిరుద్యోగులపై




బీఆర్ఎస్ తరహాలోనే నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని మానుకోవాలి లేదంటే యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. తదనంతరం కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదలయ్యాయ న్నారు. అటు కేంద్రంలో బీజేపీ...రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. అనంతరం భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టరావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ నహీమ్ ,జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రేపాక శ్రీనివాస్,సుంకరబోయిన విజయ్,చేడె నగేష్,చేడె శ్రావణ్, చేడె కిశోర్,చల్ల శివ కుమార్,జటింగ్ గణేష్,కుంభం సంతోష్, బాషబోయిన మల్లేష్ వడ్డెపల్లి రవి, చిప్పలపల్లి మొగులయ్య,దొండ శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు





# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి,మార్చి 10 (వార్త వేదిక సూర్య):** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .

సోమవారం మండలంలో నారాయణగిరి నుండి దేశ్ ముఖి రోడ్ , 1 కోటి పది లక్షల నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మోడల్ స్కూల్ రోడ్డు, ఒక కోటి 40 లక్షల నిధులతో జగత్ పల్లి నుండి జంగం వారి గూడెం రోడ్డు, 3 కోట్ల 35 లక్షల నిధులతో అబ్దుల్ నగర్ నుండి రుద్ర వెల్లి రోడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు . పోచంపల్లి పెద్ద చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ నిర్మాణా పనులపై అధికారులతో పరిశీలించారు. శివారెడ్డి గూడెం శివారులోని బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు . బ్రిడ్జి పరిసరాల్లో గౌడ కులస్తుల మేరకు ఎమ్మెల్యే తాటికల్లు ను సేవించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాటికల్లు బాగుందని కొనియాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లిలో సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో త్వరలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని తెలిపారు.



సుమారు 500 కోట్లతో బునాదిగా ని కాల్వ, ధర్మారెడ్డి పల్లి , పిల్లాయి పల్లి కాల్వల ఆధునికరణ పనులు చేపట్టి సుమారు 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి 70 కోట్లు మంజూరు చేసి రోడ్ల పనులు చేపడుతున్నామని మండలములోని పలు గ్రామాల్లో 11 కోట్ల 60 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాన ని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ , చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కిందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూధాన్ పోచంపల్లిని మరింతగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రాపర్తి భాస్కర్, ఆర్ ఐ. వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్య క్షుడు కళ్లెం రాఘవరెడ్డి ,జిల్లా నాయకులు మర్రి నరసింహారెడ్డి , సామ మధుసూదన్ రెడ్డి , తడక వెంకటేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , బండారు ప్రకాష్ రెడ్డి, కాసుల అంజయ్య, ఫకీరు నర్సిరెడ్డి, తడక గౌరీ శంకర్ , కడవే రు వెంకటేష్, వేముల పాండు, కుక్క కుమార్, ఉప్పునూతల వెంకటేష్ , ఏర్పుల శ్రీనివాస్ , వేముల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

### తుంగతుర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్న

# సామెల్‌పై రామకృష్ణారెడ్డి ఆరోపణలు అవాస్తవం

**మోత్కూరు, మార్చి 10 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో దూసుక పోతున్న స్దానిక శాసన సభ్యులు మందుల సామేల్ పై బి.ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఎ. పి.ఐ.డి.సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు మండి పడ్డారు. సోమవారం నాడు వారు మోత్కూరులో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు.మాట్లాడారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో కమిషన్లకు కక్కుర్తి పడి అభివృద్ధిని ప్రక్కన పడేసిన మీరు మా హయాంలో జరుగుతున్న గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మోత్కూరు రోడ్డు విస్తరణ భాగంగా మొదట్లో మీరు 50 ఫీట్లు రహదారి చెప్పి 40 ఫీట్లు చేసింది మీరేనని గుర్తు చేశారు. కమిషన్లకు ఆశపడి రోడ్డు విస్తరణ



చేయకముందు డివైడర్ చేసి చేపట్టి ప్రజలకు ఇబ్బందులు పెట్టి మీరు కధా.. అని ప్రశ్నించారు. సింగిల్ విండో ఛైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు సేవ సహకార సంఘం నిధులు దుర్వినియోగం అయ్యారని ఆరోపిస్తున్నా రామకృష్ణ రెడ్డి నిజాలు ఏంటో తెలియదా ..అన్నారు. దత్తప్పగూడెం లో పెంట్రోల్ బంక్ పేరుతో 50 లక్షలు నిధులు దుర్వినియోగం చేసిందేవరని అన్నారు. గతంలో సహకార సంఘంలో ఏలాంటి నిధులు వచ్చాయో త్వరలో వెలుగులోకి వస్తాయని వాటిని ఎధెర్కొంటానికి మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి విచారణకు సిద్ధంగా ఉండాలన్నారు. వెంచర్ పంచాయితీ లో మాజీ ఎమ్మెల్యే కిషోర్ చేసిన ఇసుక దోపిడీ లో మీరు బాగస్వాములు కాలేదా అని రామకృష్ణ రెడ్డి ని ప్రశ్నించారు. ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్న సామేల్ పై అర్ధ రహిత ఆరోపణకు చేయడం సరైంది కాదన్నారు. ఇకపై సామేల్ పై ఆరోపణలు చేస్తే సహించే పరిస్థితి లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు పేలాపూడి సత్యనారాయణ మార్కెటి కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్ పొలినేని ఆనందమ్మ, స్థానిక నాయ కులు బద్ధం నాగార్జున రెడ్డి, బయ్యాని రాజు, మందుల సురేష్, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య సుధగాని పాండు, కళ్యాణ్ , లెంకల వేణు, ఎడ్ల భగవంత్, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

- **నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**
- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 10 (వార్త వేదిక సూర్య):** చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, నీటి సరఫరా కి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం, హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పి.గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థలు గంగాధర్, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవా లన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు



వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లడుతూ పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త లు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## సైన్స్ పోటీలలో సేక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ

**మోత్కూరు, మార్చి10 (వార్త వేదిక సూర్య):** విజ్ఞాన దర్శనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాంప్లెక్స్ లో వివిధ కేటగిరీలో నిర్వహించిన సైన్స్ పోటీలలో మోత్కూరు సేక్రెట్ హార్ట్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబర్చారు. వేషధారణ విభాగంలో జి నికిత (కల్పనా చావ్లా) ప్రథమ పిప్రేమ్ చందు(సివి రామన్)ద్వితీయ, కవితల విభాగంలో కే పౌర్ణమి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వ్యాసరచన విభాగంలో జి రిచిత, పాటల పోటీ విభాగంలో శ్రీనిధి. ఎల్ బన్ను ప్రోత్సాహక బహుమతులను గెలుచుకున్నారు.బహుమతులు గెల్చుకున్న విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎం తానయ్య , సైన్స్ ఉపాధ్యాయులు నిలిగొండ కృష్ణ, ఎం లూర్దు మేరి, వి లక్ష్మీ భవాని పి.ఈ.టి. మోత్కూరు యాదయ్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎమ్మెల్సీ జాబితాలో బడుగులకు చోటు కల్పించడం పట్ల హర్షం



**మోత్కూరు, మార్చి 10( వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీల ఎంపిక చేసే విధానంలో కాంగ్రెస్, బా.రా.స.సి.పి.ఐ పార్టీలు5 స్థానాలలో మూడు బీసీలకు రెండు స్థానాలలో ఎస్.సి. ఎస్.టి లకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ఎస్.సి ఎస్.టి.బీసీలు 75% పైగా ఉన్నారని..ప్రజా ప్రతినిధులు ఎంపిక విధానంలో గతంలో అన్ని పార్టీలు వివక్ష చూపి అగ్రకులాలకు పెద్దపీట వేశారని అన్నారు. రాష్ట్రంలో బహుజన వాదం ఉవ్వెక్కి పోతున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీలు చైతన్యమై బడుగు, బలహీన వర్గాలకు చెందిననాయకులకు అవకాశాలు కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట, మార్చి 10 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన బొడ్డు చంద్రయ్య ఆదివారం రాత్రి మరణించారు. సోమవారం గరిక సత్యనారాయణ వారి మృత దేహానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారి కుమార్తె జ్యోతికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్, బొడ్డు సురేందర్ రావు ( సాలయ్య), బొడ్డు వెంకటేశం, బొడ్డు బాబురావు ,బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 10-03-2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 28,46,968/-**

**శ్రీ స్వామి వారికి 1356 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 67,800/- |
| ప్రధాన బుకింగ్ | - | 9,000/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 1,000/- |
| బ్రేక్ దర్శనం. | - | 62,700/- |
| వ్రతాలు | - | 1,20,600/- |
| వాహన పూజలు | - | 5,200/- |
| VIP దర్శనం | - | 2,25,000/- |
| ప్రచారశాఖ | - | 13,150/- |
| పాతగుట్ట | - | 31,180/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,79,500/- |
| యాదఋషి నిలయం | - | 52,858/- |
| సువర్ణ పుష్పార్చన | - | 56,000/- |
| శివాలయం | - | 12,500/- |
| శాశ్వత పూజలు. | - | 40,000/- |
| పుష్కరణి | - | 1,200/- |
| ప్రసాదవిక్రయం | - | 9,64,760/- |
| లాకర్స్ | - | 320/- |
| అన్నదానం | - | 4,200/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 10,00,000/- |








## ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయ నిధి భరోసా : పైళ్ల సోమిరెడ్డి

**మోత్కూరు, మార్చి 10 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం, ముషిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక నవీన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, సీఎం సహాయ నిధి (సి.ఎం.ఆర్..ఎఫ్.) కింద మంజూరైన రూ. 60,000 చెక్కును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కోసం సీఎం సహాయ నిధి ఎంతో గొప్ప అండగా నిలుస్తుందన్నారు ఆర్థికంగా వెనుకబడిన, అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అత్యవసర సమయంలో ఆర్థిక భరోసాను అందిస్తుందని, ఈ నిధిని మరింత మందికి చేరవేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముషిపట్ల, పనకబండ మాజీ సర్పంచులు తండ సత్తయ్య సూదగాని పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొణతం నరేందర్ రెడ్డి,నాయకులు బొల్లేపల్లి శ్రావణ్, ఆలకుంట్ల నర్సింహ్మా, ఆలకుంట్ల శ్రీను పాల్గొన్నారు.

## ఊట్కూరి అశోక్‌ను సన్మానించిన మోత్కూరు బా.జ.పా.నాయకులు

**మోత్కూరు, మార్చి 10( వార్త వేదిక సూర్య):**

బా.జ.పా. జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బా.జ.పా. కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా



మోత్కూరు భా.జ.పా నాయకులు అశోక్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భా.జ.పా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా,జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, చేడే నాగయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలి : అదనపు కలెక్టర్లు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 10(వార్త వేదిక సూర్య):** జిల్లాలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 60 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 40, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5,



మున్సిపాలిటీ 4, ఏ.డి హ్యాండ్లూమ్ 2, జిల్లా పంచాయితీ 2, హౌసింగ్, ఏడి మత్యశాఖ, వ్యవసాయ, శిశు సంక్షేమ, జిల్లా మార్కెటింగ్, ఎస్సీ ట్రాన్స్ కో, వైద్యశాఖ, కు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ మార్చి 10 (వార్తా వేదిక సూర్య):**

మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన పోలెపాక ఎట్టయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా, మృతుని కుమారుడు పోలేపాక మహేష్



చిన్ననాటి మిత్రులు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి పొలేపాక మహేష్ కు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల కృష్ణ, వేముల అనిల్, బుర్ర మహేష్, మోదాల మల్లేశం, చాడ స్వామి, రచ్చ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కట్‌పల్లిలో నూతన సింగిల్ విండో భవనాన్ని నిర్మించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**

**వలిగొండ మార్చి 10 (వార్తా వేదిక సూర్య):**

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో పాత సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలని, సింగిల్ విండో చైర్మన్‌ల ఎంపికలో రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం మాజీ ఉపసర్పంచ్ ఆకుల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల పాత సింగిల్ విండో కార్యాలయ భవనం పూర్తిగా శిథిలవస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని, దాని స్థానంలో నూతన భవనాన్ని వెంటనే మంజూరు చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగిల్ విండో చైర్మన్ల ఎన్నికలో రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఇటీవల గ్రామాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్లను అధికారులు పర్యవేక్షించాలని, సక్రమంగా నీరు పోయకపోవడం వల్ల గతంలో వేసిన సిసి రోడ్లు సంవత్సరంలోపే పగుళ్లు వచ్చాయని, నేడు అలా జరగకుండా అధికారులు



ఎప్పటికప్పుడు పరిశీలన చేయడంతోపాటు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, చేగూరి నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మాదుగుల వెంకటేశం, శాఖ సహాయ కార్యదర్శి రొండి మల్లేశం, నాయకులు గోవు కిష్టయ్య, మెట్టు లక్ష్మమ్మ, మాదుగుల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో మజీతే ఏనూర్‌లో ఇఫ్తార్ విందు సోదరభావాన్ని చాటుకున్న హిందూ ముస్లి సమాజం

**మోత్కూరు, మార్చి 10(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మజీత్ ఏ నూరు మసీద్ ప్రాంగణంలో సామాజిక సేవకులు పల్లెర్ల వెంకన్న గుప్తా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షను ముగించుకుని, ప్రార్థనలు చేసి పవిత్రతను పొందారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ,రంజాన్ మాసం అనేది సోదరభావం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత భేదాలను పక్కనపెట్టి, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మత సామరస్యాన్ని మరింత బలపరిచేందుకు దోహదం చేస్తాయని అన్నారు.

ఇఫ్తార్ ముస్లిం సోదరులకు పండ్లు, ప్రత్యేక వంటకాలు అందించి ఉపవాస విరమణ చేయించి హిందూ, ముస్లిం, ఇతర సామాజిక వర్గాల ప్రజలు కలిసి పండుగ ఆనందాన్ని పంచుకోవడం పట్ల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు

శాంతి, ప్రేమ, మత సహనంతో భవిష్యత్తులో మరిన్ని ఈవెంట్స్



నిర్వహించాలని వెంకన్న పిలుపునిచ్చారు.

ఈ సంధ్భంగా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక పల్లెర్ల వెంకన్న గుప్తా"ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీరుద్దీన్ ,జిట్ట నరేష్ మజీద్



కమిటీ సభ్యులు సీనియర్ మొహమ్మద్ మునీరుద్దీన్ , ఎండి ఖలీల్, మహమ్మద్ షాకిరుద్దీన్, అమీర్, జానీ పాషా , అలిముద్దీన్,జాంగిర్ పాషా ,సలీం, ఖదీర్ , ముస్లిం సోదరులు సోదరులు పాల్గొన్నారు..

# సీతా రామచంద్ర స్వామి మెట్లనిర్మాణానికి పనులు ప్రారంభం

**మోత్కూరు, మార్చి 10 (వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మండలంలోని కొండాపురం గ్రామంలో ఉన్నా రాముని బండ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం పై నుంచి జామచెట్లబావి గ్రామ పరిధిలో కొండ పైకి మెట్ల నిర్మాణాన్ని పల్లెర్ల సరస్వతి-రంగయ్య దంపతులకు జ్ఞాపకార్ధం పేరిట వారి కుమారుడు కోడలు పల్లెర్ల కళ్యాణి- వెంకన్న గుప్తా 2లక్షల రూపాలయలతో ప్రారంభించారు. దేవస్థానానికి పైకి వెళ్ళడానికి మెట్లు లేకపోవడంతో గ్రామస్థుల కోరిక మేరకు ధాత పల్లెర్ల వెంకన్న గుప్తా సహకారాన్ని అందించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దాత వెంకన్న గుప్తా"ను జామచెట్ల బావి-కొండాపురం గ్రామస్థులు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, డి.సి.సి.ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి లచే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు మొలకల మధు ,ఉపాధ్యక్షులు బీసు



భాషా గౌడ్, ప్రధాన కార్యదర్శి గనగాని నగేష్, కోశాధికారి నీల యాకయ్య, సలహా దారులు బీసు చంద్రమౌళి, బీసు రవి, కమిటీ సభ్యులు సారగండ్ల జగన్నాథం, బీసు మల్లేష్, కల్వల రాము, బట్టు



నరేష్ మన్నె వెంకటేష్ ,మన్నె మల్లయ్య ,దబ్బేటి రమేష్ ,మొల్కల వెంకటేష్ మన్నేశాంతి ,బీసు నర్సింహ్మా, ఆలయ అర్చకులు పారునంది సూరిబాబు శర్మ పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**మోత్కూరు, మార్చి 10 (వార్త వేదిక సూర్య):**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ఒక్కరూ కృషి చేయాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే 128 వ, వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్.) ఆధ్వర్యంలో పూలమాలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ తన చిన్నతనం నుంచే మహిళలు వివక్షకు, అంటరానితనం గురి కాకుండా అక్షరాస్యత వైపు మళ్లించాలని ఉద్దేశంతో 1848 సం.. లో జనవరి 1న పూణేలో ఓ పాఠశాల నెలకొల్పి ఎంతోమంది మహిళలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని అన్నారు. ఆమె వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి , స్థానిక నాయకులు వారాల యాదగిరి, అమరేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ చేపట్టాలి

**- రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 10(వార్త వేదిక):**
ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఆర్డీవోలకు, ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులకు, ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరి లకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్ల కు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరి లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలో ని ఇండ్ల కు సంబదించిన వెరిఫికేషన్ ప్రక్రియ ను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ.శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, డిఆర్డివో, నాగిరెడ్డి, శేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డిప్యూటీ ఈఈ లు టి. నాగేశ్వర రావు, ఎం.శ్రీరాములు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద బాధితుడు శివమణికి వాట్సాప్ గ్రూప్ చేయుత

**ఆత్మకూరు (ఎం)మార్చ్11 (వార్త వేదిక సూర్య):**
ఆత్మకూరు పట్టణ కేంద్రం నిరుపేద ఒగ్గు కళాకారుడు కోరే సత్తయ్య కుమారుడు కోరే శివమణీ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసి వస్తుండగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో



ప్రమాదవశాత్తు గాయపడడం జరిగింది మెరుగైన చికిత్స నిమిత్తం యశోద హాస్పిటల్ కు తరలించి అక్కడ వైద్య ఖర్చుల అవసరాల కోసం మన ఆత్మకూరు వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో వచ్చిన 67000 రూ.ల నగదు ను బాధిత శివ తండ్రి సత్తయ్యకు వారి స్వగృహం వద్ద గ్రామ తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా అందచేసి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

ఈ ఆత్మకూర్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు దాతలు స్తానికులు పైల్ల దామోదర్ రెడ్డి,పాశం అనంత రెడ్డి,కోరే కనకయ్య,ఎలగంధుల సైదులు,పర్కాల రాంబాబు,చెరుకు శ్రీను,,ఎలగందుల శ్రీను,కోరే పాండు,మల్లేశం ,యాస గోవర్ధన్ రెడ్డి, బద్ధుల వెంకన్న,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నూతన ఎస్పీ కొత్తపల్లి నరసింహను స్వాగతించిన జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు



**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా ఎస్పీగా కొత్తపల్లి నరసింహ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నూతనంగా సూర్యాపేట జిల్లా ఎస్పీగా కొత్తపల్లి నరసింహ ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కృష్ణ బంటు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు చెబుతూ స్వాగతించారు.

## సూర్యాపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహ



**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)గా కొత్తపల్లి నరసింహ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు సూర్యాపేట జిల్లా ఎస్పీగా పనిచేసే డిఐజి ప్రమోషన్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ గా వెళుతున్న సన్ ప్రీత్ సింగ్ నూతన ఎస్పి నరసింహ కు ఎస్పీగా బాధ్యతలు అప్పజెప్పారు.

జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ నాగేశ్వరరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి నా ఆధ్వర్యంలో స్వాగతం తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పి గా నరసింహ కి బాధ్యతలు ఇచ్చి డీఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీకి అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి లు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు మట్టయ్య, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సీఐ లు, ఎస్సైలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలిపి శుభాకాంక్షలు తెలిపినారు.

## జిల్లా స్థాయి యువ ఉత్సవ్ - పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10(వార్త వేదిక సూర్య):** యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం సూర్యాపేట వారి ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్ అను కార్యక్రమం మార్చి నెల 18 న తెలంగాణ గిరిజన గురుకుల మహిళ




సంక్షేమ డిగ్రీ కళాశాల సూర్యాపేటలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సుక్క సునీల తెలిపారు. సోమవారం గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో ఆమె పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. వికసిత్ భారత్ ఏ2047 ఉద్దేశించి యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్లు, వక్తలు, సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్‌కు మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు ఉంటాయని వివరించారు. పెయింటింగ్, వ్యాస రచన, మొబైల్ ఫోటోగ్రఫీ , డిక్లమేషన్(వక్తృత్వ), కల్చరల్ ఫెస్టివల్– గ్రూప్ ఈవెంట్స్, సైన్స్ మేళ పోటీలు నిర్వహించడం జరుతుందని వెల్లడించారు. సూర్యాపేట జిల్లా లో 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సునీల కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, ఎస్ వి కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ వెంకటేశ్వర్లు, ఎన్సిసి అధికారి ప్రవళిక, యం కె నాయక్, మధు, తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9052798602 సంప్రదించాలని ప్రిన్సిపల్ సునీల సూచించారు.


## పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్, చలివేంద్రంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10 .(వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్,చలివేంద్రం ను సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రారంభించారు.ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలియజేసారు.జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు మరియు హెూం గార్డ్ కుటుంబాల సంక్షేమం కొరకు






మరియు ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్,ఆర్ .యస్.ఐ నాగరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏప్రిల్ నెల మొత్తం పూలే, అంబేద్కర్ జన జాతరలు

**కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు.**

**సావిత్రిభాయి పూలే దేశానికి చదువుల తల్లి.**

**కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**




**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):** శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటికీ గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెల ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.సోమవారం నల్గొండ దొడ్డి కొమురయ్య హాల్ లో జరిగిన కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు

కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే 129వ వర్ధంతి సభనిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సావిత్రిభాయి పూలే మాత్రమే ఈ దేశానికి చదువుల తల్లి అన్నారు సరస్వతి దేవి మతోన్మాదుల సృష్టి మాత్రమే కానీ నిజమైన చదువుల తల్లి సావిత్రిభాయి పూలే అన్నారు అందరికి ఉచితంగా ఉన్నత విద్య అందించడమే సావిత్రిభాయి పూలే ఆశయం అన్నారు.

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లా అభ్యుదయ బావాలకు నిలయంగా జన్నప్పటికి ఇంకా కులవివక్ష కొనసాగుతుందన్నారు. ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు ను స్వాగతిస్తున్నాం అన్నారు నాడు కేవీపీఎస్ ప్రణయ్ కుటుంబానికి అండగా ఉంటే మతోన్మాద శక్తులు మారుతిరావు కు మద్దతుగా నల్గొండలో ప్రదర్శన నిర్వహించామని చెప్పారు వారికి ఈ తీర్పు కనువిప్పు కలుగాలన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రెమిడాల పర్శరాములు బొట్టు శివకుమార్,కోడి రెక్క రాధిక, గాదె నరసింహ ,కోడి రెక్క మల్లయ్య, బొల్లు రవీంద్ర కుమార్, దైద శ్రీను, వంటే పాక కృష్ణ,పెరిక విజయ్ కుమార్, జిల్లాకమిటి సభ్యులు శ్యామ్, డి నాగార్జున,దండు రవి,వెంకన్న శైలజ, రాజకుమారి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**సావిత్రిబాయి పులే వర్ధంతి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ పట్టణంలోని సావిత్రిబాయి వర్ధంతి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని అన్నారు.

మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని ,బతుకు బాటను వేసుకొని రంగవల్లి నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలని, నేటి ఆధునిక సమాజానికి అంది వచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్,




వాట్సప్ ఇలా ఒకటి రెండు కాదు లెక్కకు మించిన ప్లాట్ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయి. ఫలితంగా ఇంటి విషయాల నుండి ప్రపంచ రాజకీయాల వరకు అన్ని క్షణాల్లోనే మనకు అందుబాటులో ఉంటున్నాయి అయితే సోషల్ మీడియాలోని మంచినే ఎంచుకుంటే అదో అవకాశం హింస ద్వారా కానీ చెడును ఎంచుకుంటే మాత్రం అది విషవలయం ఇప్పుడు ఆ మంచి చెడుల విచక్షణ లోపించడమే ఆందోళనకరంగా మారింది. ఇతరుల జీవితాలపై విచక్షణాలేని విశ్లేషణలు అర్థంపర్థం లేని వ్యాఖ్యానాలు చేసే ప్రబుద్ధులు కొందరైతే ఎవరికి వారు తమ ఆనందాన్ని పంచుకున్న దీనికి విపరీత అర్థాలు తీసి అసభ్యకరమైన కామెంట్లు చేసే నీచులు మరికొందరు ఇది ప్రస్తుతం ఓ ధోరణిగా ప్రబలిపోవడం మనుషుల్లో ఒక విపరీతంగా మారిన సోషల్ మీడియా వేదికగా ఉంది.

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ దెండం పెల్లి సరోజ, ఉమా మహేశ్వరి,మమత తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

**నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.**

**కుల దురహంకారులకుకనువిప్పు కలగాలి.**

**ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి.**

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు.**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):** .2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించింది ..

ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు అన్నారు.సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన నల్గొండ లో మీడియాతో మాట్లాడారు .కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ,అధ్యక్షులు కొండేటి శ్రీను మరికొంత జిల్లా నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు.2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని, మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు, మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కెవిపిఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.

ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు.రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు .నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు



కనువిప్పు కలగాలన్నారు. కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా హంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు .ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని, కిరాయి హంతకులు



గాని, ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు.జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు . ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు అమృత కు అండగా ఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు.తమిళనాడులో కుల దురహంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్య ను అమృతకు భరోసాను ఇప్పించడం జరిగిందన్నారు .ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు, పోలీసులకు మీడియాకు, కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు,కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రెమిడాల పర్శరాములు ,కోడి రెక్క రాధిక, గాదే నరసింహ, బొల్లు రవీంద్ర కుమార్, వంటేపాక కృష్ణ ,పెరిక విజయ్ కుమార్, కోడి రెక్క మల్లన్న, దైద శ్రీను ,దొంతలా నాగార్జున ,దండు రవి ,వంతెపాక అయోధ్య జిల్లా నలుమూలల నుంచి కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు .







# విద్యార్థినీలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):** విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు



విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు. ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు .ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బి సి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు,అడవిదేవులపల్లి , షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ,ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద ,ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## నాంపల్లిలో రెండో రోజు కొనసాగిన కంటి వైద్య పరీక్షలు...

**నాంపల్లి మార్చి 10 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం రెండో రోజు కూడా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి తెలిపాడు. 125మంది కి కంటి పరీక్షలు నిర్వహించగా 23 మందికి కంటి శాస్త్ర చికిత్సల వరకు వైద్యులు రిఫర్ చేసినట్లు వారిని త్వరలో కంటి శాస్త్ర చికిత్సల కొరకు హైద్రాబాద్ కి తీసికెలనున్నట్లు తెలిపాడు. మిగతా రోగులకు 102 మందికి కంటి అద్దాలను, మందులను అందజేశారు. మండల కేంద్రము లో ఇంత పెద్దగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు పేద ప్రజల కంటి సమస్యలను పరిష్కారానికి కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజు, నేతల్ల కొండల్ , బిరుదొజు యాదమ్మ, గాదేపాక నాగరాజు, వీరామల్ల సందీప్, కమిషెట్టి నాగరాజు, సుదర్శన చారి, పూల యాదగిరి, తదితరులున్నారు.

వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో సపరిపాలన దినోత్సవం

**చిట్యాల, మార్చి 10(వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలం ఏపూరు గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధు లుగా పాత్రల ను విద్యార్థులు పోషించి మెప్పించారు తరగతి గదిలో బోధన చక్కగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిషే అంజయ్య విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు కృష్ణ బోడిగె ఓం నమశ్శివాయ. విద్యా వాలంటీర్లు సరిత. అనసూయలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యం

**సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్**

**సికింద్రాబాద్, మార్చి 10(వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యమని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి ఖైరతా బాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక డివిజన్ సాజిత్ మంజిల్ కాలనీలో రూ: 25 లక్షల రూపాయలతో నూతనంగా



నిర్మించిన సిసి రోడ్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమ వారం ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్‌కు సన్మానం


**చౌటుప్పల్, మార్చి 10(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా ఉట్కూరి అశోక్ గౌడ్ సోమవారం పార్టీ జిల్లా కార్యా లయంలో భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని చౌటుప్పల్ మండ లానికి చెందిన పలువురు బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



శాలువాలు కప్పి సన్మానించారు. అదేవిధంగా జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేషం, దాసోజు బిక్షమాచారి, కడారి ఐలయ్య, రాదారపు సత్తయ్య, మిర్యాల రవి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, బుడ్డ సురేష్, పర్నె సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## కాలుష్య పరిశ్రమలపై చర్యల కోసం చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు

**చౌటుప్పల్, మార్చి 10(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ డివిజన్లోని వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా నెలకొల్పిన కాలుష్యకారక పరిశ్రమలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రైతు గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బాధిత రైతులు చీఫ్ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమ జల, వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నందున తాత్కాలిక క్లోజర్ ఆర్డర్ ఇవ్వడం వల్ల పీసీబీ ఉన్నత అధికారుల సహకారంతో జనరేటర్



సహకారంతో కొంతమేరకు పరిశ్రమ నడిపిస్తూ కాలుష్యానికి పాల్పడుతున్నారని, తాత్కాలిక క్లోజర్ ఆర్డర్ కాకుండా శాశ్వితంగా క్లోజర్ ఆర్డర్ ఇచ్చి ఇక్కడ నుంచి పరిశ్రమను తరలించాలని, అదేవిధంగా కాలుష్యాన్ని విడుదల చేస్తున్న హజేలో లాబరేటరీ, బృందావన్ తదితర పరిశ్రమలపై, వాటికి సహకరిస్తున్న పీసీబీ చీఫ్ ఇంజనీర్ తో పాటు ఇతర అధికారులపై చర్యలు తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడాలని బాధిత రైతులు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి: డివైఎఫ్ఐ

**యాదాద్రి భువనగిరి, మార్చి 10(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రా లలో అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని వెంటనే పరిష్కరించాలని స్థానిక జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ గంగాధర్ గారికి డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సర్వే నిర్వహించిన సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిలో రోగులకు పెట్టే భోజనం నాసిరకంగా ఉండడం, మరుగుదొడ్లు శుభ్రం చేయకపోవడం, రాత్రి సమయాలలో చిన్నపిల్లల వైద్యులు అందుబాటులో లేకపోవడం, ఓపి కౌంటర్లు ఎక్కువ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రం ఆసుపత్రికి వచ్చే



వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా యాదగిరి గుట్ట, ఆలేరు, చౌటుప్పల, నారాయణపురం, రామన్నపేట, పోచంపల్లి, బీబీనగర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 50 పడకల ఆసుపత్రులుగా మార్చి మెరుగైన వైద్యం అందించాలి. చౌటుప్పల్, రామన్నపేట ఆస్పత్రులలో మత్తు డాక్టర్లను నియమిం చాలని, ఆసుపత్రి సిబ్బంది అనుకున్న సంఖ్యలో లేకపోవడం వల్ల వైద్యం సక్రమంగా అందడం లేదు. ల్యాబ్ టెక్నీషియన్స్, అటెండర్లు, రాత్రి సమయాలలో డాక్టర్లు లేక హైదరాబాద్ కు వెళ్ళవలసి వస్తుందని మధ్యలో ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని వారు అన్నారు. రోగుల కోసం విశ్రాంతి గదులు, మంచినీటి సౌకర్యం, ఇలా అనేక రకాల సమస్యలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నాయి. రానున్న కాలంలో డివైఎఫ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సమస్యలపై దఫళ వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు వీరితోపాటు జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, జిల్లా నాయకులు ఎండి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సాగునీరుపై శ్రద్ధ వహించాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కైరంకొండ అశోక్**

**చౌటుప్పల్, మార్చి 10(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామా గ్రామాలలో సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యామ్నాయంగా వ్యవసాయానికి వ్యవసాయం సాగుకు రైతులకు సాగునీరు అందే విధంగా చూడాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ డిమాండ్ చేస్తు న్నారు. తక్షణమే సాగునీరు అందించకపోతే ఇప్పుడు ఉన్నటువంటి పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయే ప్రమాదం ఉంది కాబట్టి దీని మీద ప్రత్యేక దృష్టి ప్రభుత్వం పెట్టాలని కోరుతున్నాము. ఇప్పుడు ఎండిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. వెళ్లిన వరి పంటలను మేకలు ,మేకలు గొర్లు ,బర్లు మేసిన తర్వాత పంటలను చూసిన లాభం ఉండదని కోరుతున్నాను వెంటనే పంట నష్ట నివేదికను ప్రభుత్వానికి అందించి తగు న్యాయాన్ని రైతులకు చేయవలసిందిగా ఆర్డీవోకి ఎమ్మార్వోకి అగ్రికల్చర్ ఆఫీసర్లకు ఈ పత్రిక సముకంగా తెలియజేస్తున్నాను. ఈ సమావేశంలో కంచర్ల గోవర్ధన్ రెడ్డి లగోని



పాండు దిండు భాస్కర్ పప్పు వంశీ చింతపల్లి వినయ్ రెడ్డి వికాస్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ప్రణయ్ హత్య కేసులో సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి జీవిత ఖైదు మరియు జరిమాన

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):**
మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కులాంతర వివాహం చేసుకున్న కారణంగా ప్రణయ్ ను హత్య చేసిన కేసులో నిందితుల్లో %ూ%1 మారుతి రావు చనిపోగా %ూ%2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష అదేవిధంగా కేసులో ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరి శ్రవణ్, ఏ 7 సముద్రాల శివ, ఏ8 యం.ఏ నిజాం జీవిత ఖైదు విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ వెల్లడించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జనవరి 31 అమృత, ప్రణయ్ ఇద్దరు కులాంతర ప్రేమ వివాహం చేసుకోగా ఇది నచ్చని అమృత తండ్రి మారుతీ రావు తట్టుకోలేక ప్రణయ్ హత్యకు కిరాయి హంతకులకు సుపారీ ఇచ్చాడు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రి వద్ద మాటు వేసిన నిందితులు



ప్రణయ్‌ను అతి కిరాతకంగా చంపారు. ఇదే విషయంపై మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రణయ్ తండ్రి పెరుమల్ల బాలస్వామి ఫిర్యాదు మేరకు నిందితులు మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ సీట్ దాఖలు చేయగా,ఐదేళ్ల పాటు కొనసాగిన వాదోపవాదల అనంతరం ఇవాళ నిందితుల్లో %ూ%1 మారుతి రావు చనిపోగా %ూ%2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష అదేవిధంగా కేసులో ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరి శ్రవణ్, ఏ 7 సముద్రాల శివ, ఏ8 యం.ఏ నిజాం జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ 2వ అదనపు సెషన్స్ కోర్టు తుది తీర్పును వెలువరించడం జరిగింది.

ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, పి.శ్రీనివాస్, ఎస్ డి పి ఓ మిర్యాలగూడ, బి.సుధీర్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రస్తుతం ఎస్ డి పి ఓ కె రాజశేఖర రాజు, ఎస్ డి పి ఓ మిర్యాలగూడ, పి ఎన్ డి ప్రసాద్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎం ఎల్ జి -1( టీ) సైది రెడ్డి,

ఎస్సై సిడిఓ సిహెచ్ వీరస్వామి, ఏ.యస్.ఐ మధుసూధన్, లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో.మార్చి 10 .(వార్త వేదిక సూర్య):**
బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్లోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు మాట్లాడుతూ

సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయుని కవి, రచయిత్రి సంఘసంస్కర్త అని కొనియాడినారు .180 సంవత్సరాల క్రితం భారతదేశంలో ఆనాటి బ్రాహ్మదీయ వ్యవస్థలో షూ ద్ర అతిశూద్రులుగా పిలవబడే ఎస్సీ బీసీ ల ను జంతువుల కన్నా హీనంగా చూస్తూ ఈ వర్గాలకు మరియు స్త్రీలకు విద్య నిషేధించబడిన రోజుల్లో శ్రీమతి సావిత్రిబాయి పూలే తన భర్త దగ్గర చదువుకొని మహిళల కోసం 1848లోనే పూణేలో మహిళల కోసం పాఠశాల ను నెలకొల్పినారు పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఆమెను అనేక రకాలుగా అవమానించిన శారీరకంగా బురదల్లిన లెక్కచేయకుండా మహిళలకు చదువు చెప్పిన గొప్ప ధైర్యశాలి అంతేగాక ఆనాటి సాంఘిక దురాచారాలకు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సతీసహగమనము బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడినారు




వితంతువుల కోసం అనాథల కోసం ఆశ్రమాలు నెలకొల్పి వారిని ఆదుకొన్నారు భర్త మహాత్మ జ్యోతిబాపూలే నెలకొల్పిన సత్యశోధక సమాజాన్ని కొనసాగిస్తూ బలహీన వర్గాలకు కూడా సామాజిక ఆర్థిక అన్ని రంగాల్లో సమాన హక్కులు ఉండాలని చాటి చెప్పిన గొప్ప దీశాలి ఆమె జీవితాంతం సమాజసేవకే అంకితం చేసి చివరికి ప్లేగు వ్యాధిగ్రస్తుల కు సేవ చేస్తూ తన జీవితాన్ని 1897లో తన జీవితాన్ని చాలించినారు మనమంతా ఆమె ఆశయాలను నెరవేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఆమె జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించినందుకు హర్షిస్తూ త్వరలో కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్ ఇస్తూ ప్రవేశపెట్టే బిల్లులో బీసీ మహిళలకు అంతర్గత రిజర్వేషన్ ఉండాలని లేని పక్షంలో మహిళా బిల్లు వల్ల బీసీలకు ఒరిగేదేమీ లేదని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ కార్యనిర్వహక అధ్యక్షులు కాసోజు విశ్వనాథం కోశాధికారి నల్లా సోమలన్న సీనియర్ ఉపాధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ నకిరేకంటి కాశయ్య గౌడ్ ఉపాధ్యక్షులు చిక్కుల రాములు కోటప్ప గోలి విజయ్ కుమార్ ఆదినారాయణ యువజన సంఘం అధ్యక్షుడు సొల్లేటి రమేష్ రమేష్ వాడపల్లి సాయిబాబా రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ మహిళా కార్యదర్శి గీత లాలయ్య పాలడుగు నాగార్జున దామోదర్ టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ నాగిళ్ల మురళి హెచ్ డబ్ల్యు ఓ అధ్యక్షులు రణదేవ సత్యనారాయణ యాదయ్య రమ్య సుధా భాస్కర్ దుర్గయ్య యువజన సంఘం ఎన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డీఎస్పీని అరెస్ట్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు

- **ఉద్యోగాలు ఇప్పిస్తానని అమయాక యువత నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డిఎస్పి**
- **అరెస్ట్ చేసి 18 లక్షల నగదు, ఒక కారు, పోలీస్ యూనిఫాం, 2 డమ్మీ మ్యాన్ ప్యాక్ లు స్వాధీనం**
- **జిల్లా పోలీసు కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 10.(వార్త వేదిక సూర్య):**
సూర్యాపేటలోని శ్రీ గ్రాండ్ హోటల్ నందు ఒక వ్యక్తి అనుమానాస్పదం గా ఉన్నాడనే హోటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం పై వెంటనే శ్రీ గ్రాండ్ హోటల్ కి వెళ్ళి అక్కడ ఉన్న వ్యక్తిని అదుపు లోకి తీసుకొని బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అతనిని విచారించమని, అతని పేరు బత్తుల శ్రీనివాస్ రావు అని, మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామం కు



చెందిన తాను డి.ఎస్.పి గా పరిచయం చేసుకొని అమాయకమైన నిరుద్యోగులకు పోలీస్ డిపార్ట్మెంట్ లో, సివిల్ సప్లయ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలకు ఖర్చు చేస్తాడని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ చెప్పారు. గతంలో ఇతని పై మటంపల్లి, రాజమండ్రి 2 టౌన్, నర్సరావపేట రూరల్, త్రిపురాంతకం, మెడికొండూర్, మార్కాపురం లలో 2022 ఇదే విధంగా మోసం చేయడంతో కేసులు అయినవని, జైల్‌కి వెళ్ళి బెయిలు పై వచ్చి సెప్టెంబర్ -2024 నుండి మరలా కొంత మందిని ఆటో డ్రైవరు ల ద్వారా, మంగలి షాపుల ద్వారా కొంత మందిని డి.ఎస్.పి గా పరిచయం చేసుకుంటాడని ఎస్పీ వెల్లడించారు. . అదే విధంగా కోదాడ లో ఒక అమ్మాయికి ఎస్సైఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ. 36,00,000/- (ముప్పై ఆరు లక్షలు), ఆంధ్రప్రదేశ్ లోని మార్టూరు కి చెందిన వ్యక్తి వద్ద కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని అతని వద్ద కొంత నగదు, గురజాల కి చెందిన వ్యక్తి వద్ద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు లు తీసుకొని తన జల్సాలకు ఖర్చు చేసుకోగా కోదాడ కి చెందిన అమ్మాయి ఎస్సై ఉద్యోగం కోసం ఇచ్చిన డబ్బులలో మిగిలిన డబ్బులు రూ. 18,00,000/- ( పద్దెనిమిది లక్షలు )అతని వద్ద నుండి రికవరీ చేసి అతనిని రిమాండ్ కి పంపామని చెప్పారు.

ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ కనబరిచిన సూర్యాపేట పట్టణ సిఐ పి వీర రాఘవులు, ఎస్సై ఇరుగు సైదులు, ఐడి పార్టీ సిబ్బంది విద్యాసాగర్, కృష్ణ, కరుణాకర్, సైదులు, మధు లను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు.

## నిజాయితీ చాటుకున్న కోదాడ ఆర్టీసీ డ్రైవర్ రాంబాబు

**నల్లగొండ టౌన్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య):**
ఆర్టీసీ బస్ డిపో కి చెందిన డ్రైవర్ జె రాంబాబు కోదాడ నుండి వయా మాచర్ల నుంచి హైదరాబాదు సర్వీస్ చేస్తుండగా మాచర్లలో సిహెచ్ నరసింహారావు అనే ప్రయాణికుడు ఎక్కి హైదరాబాదులో దిగినాడు.దిగే క్రమంలో తన బ్యాగుని మర్చిపోయి వెళ్ళిపోయాడు బ్యాగును గమనించిన ఆర్టీసీ డ్రైవర్ రాంబాబు హైదరాబాద్ మహాత్మ గాంధీ బస్ స్టేషన్లో ఆర్టీసీ ఎస్ఎం సెక్యూరిటీ సిబ్బందికి అందించగా వారు బ్యాగు తెరిచి చూడగా లాప్ టాప్,లక్ష రూపాయల నగదు గమనించారు. బ్యాగ్‌లో వేరే వాళ్ళ కాంటాక్ట్ నెంబర్ ద్వారా సంబంధిత వ్యక్తి కాంటాక్ట్ నెంబరు సేకరించి ఫోన్ చేసి తనకి తన డబ్బులను వస్తువులను అప్పగించడం జరిగింది.బాధ్యతతో బ్యాగు తీసుకొచ్చి అప్పజెప్పిన కోదాడ ఆర్టీసీ డ్రైవర్ రాంబాబును ఆర్టీసీ కోదాడ డిపో మేనేజర్ డి శ్రీహర్ష గారు,సిబ్బంది,పలువురు ప్రయాణికులు అభినందించారు.



## గోపీచంద్, సంకల్ప్ రెడ్డి న్యూ ప్రాజెక్ట్ ప్రారంభం



మాచో స్టార్ గోపీచంద్, విజనరీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించనున్న ఈ హిస్టారికల్ ఎపిక్ మూవీని గ్రాండ్ గా లాంచ్ చేశారు. లాంచింగ్ ఈవెంట్ కి కోర్ టీం, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. ఐబి 71 (స్కై బ్యాక్ డ్రాప్), ఘాజీ (వాటర్ బ్యాక్ డ్రాప్) అంతరిక్షం (స్పేస్ బ్యాక్ ట్రాప్) చిత్రాలతో విమర్శకులు, ప్రేక్షకుల ప్రశంసలు పొందిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఇప్పుడు సరికొత్త టెరిటరీలోకి అడుగుపెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో ఫైర్ ఎలిమెంట్ ని క్రియేటివ్ గా ఎక్స్ ఫ్లోర్ చేయనున్నారు. భారతీయ చరిత్రలో కీలకమైన, మరచిపోయిన సంఘటన విజువల్ వండర్ గా ప్రజెంట్ చేయనున్నారు.

ఈ చిత్రంలో గోపీచంద్ నెవర్ బిఫోర్ రోల్ లో కనిపించనున్నారు. ఇది ఆయన వెర్సటాలిటీ హైలెట్ చేస్తుంది. 7వ శతాబ్దంలో జరిగే ఈ సినిమా, ఒక ముఖ్యమైన, ఇంకా అన్వేషించబడని చారిత్రక సంఘటనని ప్రేక్షకుల ముందుకు అద్భుతంగా తీసుకొస్తోంది. భారతీయ వారసత్వ మరచిపోయిన అధ్యాయానానికి జీవం పోస్తుంది.

## పండగలను టార్గెట్ చేసిన ఎన్టీఆర్



ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ లెవెల్ లో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని దేవర సినిమా చేశాడు. ఈ రెండు సినిమాలు బాగా లేటవడంతో ఎన్టీఆర్ ఇక మీదట చేయబోయే సినిమాల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఇంతకుముందులా కాకుండా వేగంగా సినిమాలను పూర్తి చేయాలని చూస్తున్నాడు తారక్. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ తన నుంచి రానున్న సినిమాల విషయంలో ఓ ప్లాన్ వేసుకున్నాడని తెలుస్తోంది. ఆడియన్స్ ను బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరించాలని చూస్తున్న తారక్, దానికి తగ్గట్టే రాబోయే మూడు సినిమాలను మూడు పండగలకు రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నాడట. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఎన్టీఆర్ నుంచి ముందుగా వార్2 రిలీజ్ కానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్ తో కలిసి చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ఆఖరి దశలో ఉంది. రీసెంట్ గానే హృతిక్, ఎన్టీఆర్ పై సాంగ్ షూట్ కూడా మొదలైంది. మరో వారం రోజుల్లో ఆ సాంగ్ కూడా పూర్తి కానుంది. దీంతో వార్2 షూటింగ్ ఆల్మోస్ట్ అయిపోయినట్టే. ఉంటే ఏదైనా చిన్న చిన్న ప్యాచ్ వర్క్ ఉంటుందంతే. వార్2 సినిమా ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 14న రిలీజ్ కానుంది. ఈ సినిమా తర్వాత కెజిఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా చేయనున్నాడు. ఆల్రెడీ ఈ సినిమా షూటింగ్ మొదలవగా, ఏప్రిల్ నుంచి ఎన్టీఆర్ కూడా షూటింగ్ లో జాయిన్ కానున్నాడు. ఈ ఏడాది నవంబర్ లోగా షూటింగ్ పూర్తి చేసి 2026 సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి టార్గెట్ మిస్ కాకూడదని ఎన్టీఆర్ నీల్ కు చెప్పాడని సమాచారం. ఈ రెండు కాకుండా ఎన్టీఆర్ ఒప్పుకున్న మరో సినిమా దేవర2. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన దేవర మూవీకి సీక్వెల్ గా ఈ సినిమా రానుంది. దేవరలో మిగిలిన ఎన్నో ప్రశ్నలకు దేవర2 ద్వారా సమాధానమివ్వనున్నాడు తారక్.

## చైతూ లవ్‌స్టోరీ




తండేల్‌తో సూపర్ సక్సెస్ అందుకున్నాడు అక్కినేని హీరో నాగ చైతన్య. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విషయంలో ముందు నుంచి అంచనాలు ఉన్నాయి. ఐతే వాటికి తగినట్టుగానే సినిమా ఉండటంతో సినిమా సూపర్ హిట్ అందుకుంది. ముఖ్యంగా నాగ చైతన్యని 100 కోట్ల క్లబ్ లో నిలబెట్టింది తండేల్ సినిమా. సినిమాలో చైతన్య, సాయి పల్లవి జోడీ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. తండేల్ తర్వాత నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. నాగ చైతన్యతో కార్తీక్ దండు మరో థ్రిల్లింగ్ కథతో రాబోతున్నాడని తెలుస్తుంది. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుండగా చైతు నెక్స్ట్ సినిమా ప్లానింగ్ కూడా సెట్ రైట్ అవుతున్నట్టు తెలుస్తుంది. నాగ చైతన్య కార్తీక్ దండు సినిమా తర్వాత మరోసారి ప్రేమకథతో రాబోతున్నాడని టాక్. ఈమధ్యనే ఒక డైరెక్టర్ చెప్పిన కథకు నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. అక్కినేని హీరోలు లవ్ స్టోరీస్ తీస్తే ఆ లెక్క వేరేలా ఉంటుంది. ఇప్పటికే చైతన్య కెరీర్ లో ఎన్నో లవ్ స్టోరీస్ చేశాడు. నెక్స్‌ట్ లవ్ స్టోరీ కూడా బాగుంటుందని అంటున్నారు. అంతేకాదు సినిమా ప్రేమ కథ అయినా అన్ని వర్గాల ఆడియన్స్ మెప్పించేలా కథ కథనాలు ఉంటాయని అంటున్నారు. తండేల్ సినిమాతో కెరీర్ లో కొత్త ఉత్సాహం తెచ్చుకున్న చైతన్య ఎలాంటి సినిమా అయినా సరే కష్టపడితే తప్పకుండా ప్రతిఫలం సాటిస్ఫైడ్ గా ఉంటుందని ప్రూవ్ చేశాడు. అందుకే ఇక చేయబోయే సినిమాలకు కూడా అదే ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యాడు. కార్తీక్ దండు సినిమా కూడా థ్రిల్లర్ జోనర్ లో పాన్ ఇండియా అటెంప్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా గురించి కూడా స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది.

### జాన్వీ కపూర్

## క్యూట్ లుక్స్



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అయింది. ఈమె అక్కడ పెద్దగా సక్సెస్‌ను దక్కించుకోలేక పోయింది. అయినా సోషల్ మీడియాలో ఉన్న పాపులారిటీ కారణంగా ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఈమెకు దక్కిన గుర్తింపు కారణంగా బాలీవుడ్‌లో ఫ్లాప్‌లు పడ్డా వరుసగా ఆఫర్లు అయితే వచ్చాయి. తాజాగా తెలుగులో ఎన్టీఆర్‌కి జోడీగా కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమాలో నటించింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో మొదటి కమర్షియల్ బ్రేక్‌ను దక్కించుకుంది. తెలుగులో ఈ అమ్మడు ప్రస్తుతం రామ్ చరణ్‌కి జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. ఎన్టీఆర్‌తో దేవర సినిమాలో నటించి నటిగా ఆశించిన స్థాయిలో అలరించలేక పోయిన జాన్వీ కపూర్‌కి ప్రస్తుతం నటిస్తున్న రామ్ చరణ్ మూవీతో కచ్చితంగా మంచి మార్కులు వస్తాయని అంతా భావిస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న సినిమాలో జాన్వీ కపూర్ పల్లెటూరు అమ్మాయిగా కనిపించబోతుంది. బుచ్చిబాబు మొదటి సినిమా ఉప్పెనలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. కనుక ఈ సినిమాలోనూ జాన్వీ కపూర్ పాత్రకు మంచి ప్రాముఖ్యత ఉండటం ద్వారా టాలీవుడ్‌లో ఈ అమ్మడు మరింతగా ప్రేక్షకులకు చేరువ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ రేంజ్ మాసివ్ రోల్! జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. ప్రతి సారి జాన్వీ కపూర్ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఏ ఔట్ ఫిట్‌లో అయినా జాన్వీ కపూర్ చాలా అందంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అలాంటి ఫోటోలను షేర్ చేసే జాన్వీ కపూర్ తాజాగా మరో సారి తన క్యూట్ ఫోటోలను షేర్ చేసింది. ఒక డ్రింక్‌ను తాగుతూ క్యూట్‌గా నవ్వుతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన జాన్వీ కపూర్ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంత క్యూట్‌గా ఉండటం జాన్వీ కపూర్ కే సాధ్యం అంటూ కొందరు నెటిజన్స్ సోషల్ మీడియా ద్వారా కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తున్న జాన్వీ కపూర్ మరో వైపు బాలీవుడ్‌లోనూ అదే జోరును కొనసాగిస్తోంది. తెలుగులో ఈ అమ్మడు చేస్తున్న సినిమా ప్రస్తుతం ఒకేటే అనే విషయం తెల్సిందే.







## సమ్మర్‌లో సందడి చేయనున్న సినిమాలివే







సమ్మర్ సినిమాల హడావిడి మొదలైనట్టే. మార్చి వచ్చేసింది. అంటే వేసవికాలం వచ్చేసినట్లే. వాస్తవానికి ఈ సమ్మర్ కు చిరంజీవి 'విశ్వంభర'తో పాటూ ప్రభాస్ 'రాజా సాబ్' కూడా రిలీజవాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమాలు సమ్మర్ రేస్ నుంచి తప్పుకున్నాయి. అధికారిక ప్రకటన మాత్రమే రాలేదు కానీ వాయిదా మాత్రం దాదాపు ఫిక్స్ అయినట్టే. ఈ నేపథ్యంలో పలు మధ్యతరహా, లో బడ్జెట్ సినిమాలు సమ్మర్ రిలీజ్ కు రెడీ అయ్యాయి. పవన్ కళ్యాణ్, నాని, విజయ్ దేవరకొండ, అనుష్క, కిరణ్ అబ్బవరం, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, సిద్ధు జొన్నలగడ్డ, మంచు విష్ణు, శ్రీ విష్ణు, కళ్యాణ్ రామ్ ఈ సమ్మర్ లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రెడీ అయిపోయారు. వీరి సినిమాలతో పాటూ పలు డబ్బింగ్ సినిమాలు కూడా ఈ సమ్మర్ లో రిలీజ్ కానున్నాయి. అవేంటో తెలుసుకుందాం. మార్చి 14న కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన 'దిల్ రూబా' సినిమాతో పాటూ నాని నిర్మాణంలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన 'కోర్టు' సినిమాలు రిలీజ్ కానున్నాయి. మార్చి 21న సప్తగిరి లీడ్ రోల్ లో నటించిన 'పెళ్లి కాని ప్రసాద్' రిలీజ్ కానుండగా, మార్చి 27న విక్రమ్ నటించిన తమిళ మూవీ 'వీర ధీర శూరన్ పార్ట్2' మరియు మలయాళ మూవీ 'ఎల్2: ఎంపురాన్' రిలీజ్ కానున్నాయి. మార్చి 28న నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన 'రాబిన్‌హుడ్' సినిమాతో పాటూ సితార బ్యానర్ లో మ్యాడ్ కు సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్' రిలీజ్ కానున్నాయి. ఈ రెండు సినిమాలపై మంచి బజ్ కూడా ఉంది. అలానే మార్చి 30న సల్మాన్ ఖాన్, రష్మిక జంటగా నటించిన బాలీవుడ్ మూవీ సికిందర్ కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఏప్రిల్ నెలలో 4వ తేదీన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించిన 'భైరవం' సినిమా రిలీజ్ కు రెడీ అయింది. నారా రోహిత్, మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు విజయ్ కనకమేడల దర్శకత్వం వహించాడు. ఏప్రిల్ 10న సిద్ధూ జొన్నలగడ్డ 'జాక్' తో పాటూ సన్నీ డియోల్ జాత్, అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఏప్రిల్ 17కి కళ్యాణ్ రామ్ హీరోగా, విజయశాంతి కీలకపాత్రలో నటించిన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతీ' షెడ్యూల్ కాగా, 18న టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన 'ఘాటీ' రిలీజవుతుంది. దీంతో పాటూ ఏప్రిల్ 18న 'సుందరకాండ' మరియు 'కేసరి చాప్టర్2' లు కూడా రిలీజవుతున్నాయి. ఏప్రిల్ 25న మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' రిలీజ్ కు అన్ని ఏర్పాట్లు చేసుకుంటుంది. ఈ సినిమాలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ లాంటి భారీ తారాగణం ఉంది. ఇక మే నెలలో అసలు పోటీ ఉంది. క్రేజీ సినిమాలన్నీ మే లోనే రిలీజవుతున్నాయి. ముందుగా మే 1న నాని నటించిన 'హిట్ ది థర్డ్ కేస్' తో పాటూ సూర్య తమిళ మూవీ రెట్రో, బాలీవుడ్ నుంచి రైడ్2 రిలీజవుతున్నాయి. మే 9న ఎన్నో ఏళ్లుగా పవన్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు పార్ట్1' రిలీజ్ కానుంది. అదే రోజున నితిన్ తమ్ముడు కూడా రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. ఒకవేళ పవన్ సినిమా వస్తే నితిన్ ఆ డేట్ నుంచి తప్పుకుని మరో డేట్ ను చూసుకుంటాడు. పవన్ సినిమా వాయిదా పడితే నితిన్ ఆ స్లాట్ ను వాడుకునే ఛాన్సుంది. మే 16న సింగిల్ మూవీ రిలీజ్ కానుండగా, మే 21న మిషన్ ఇంపాజిబుల్- ది ఫైనల్ రెకనింగ్ రిలీజ్ కు రెడీ అయింది. విజయ్ దేవరకొండ- గౌతమ్ తిన్ననూరి కలయికలో తెరకెక్కుతున్న కింగ్‌డమ్ మూవీ మే 30న రిలీజ్ కు ముస్తాబవుతుంది.





Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**